

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు.
-ప్రజాపక్షం/యాదాద్రి


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
### నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 14 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06


## శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ స్థానంలో

# కొత్త భవనాలు నిర్మిస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### రూ.6 కోట్ల 65 లక్షల వ్యయంతో శిశు విహార్ ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ** : రాష్ట్రవ్యాప్తంగా రూ.232 కోట్లతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన శిశు విహార్, ఏఆర్‌డిఎస్‌పి, ఆర్‌ఐ, ఆర్‌ఎస్‌ఐక్వార్టర్స్‌ను శనివారం శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం, ఐజిపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యం.రమేష్, డిఐజి జోన్6,మల్టీ జోన్ 2 ఇంచార్జ్ తఫ్సీర్ ఇక్బాల్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలసి మంత్రి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిథిలావస్థలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ ను తొలగించి వాటి స్థానంలో కొత్త క్వార్టర్లను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగానే అవసరమైనచోట రూ.232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఇంకా ఎక్కడైనా ఇలాంటి స్థితిలో క్వార్టర్స్ ఉన్నట్లయితే గుర్తించి వాటిని స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డిని ఆదేశించారు. నల్లగొండ జిల్లా డీఎస్పీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించినది అయినందున త్వరలోనే ఈ కార్యాలయాన్ని కూలగొట్టి దాని స్థానంలో కొత్తది మంజూరు చేయిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి డిఎస్పి కార్యాలయంతో పాటు, ఏ ఆర్ కానిస్టేబుల్ క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నందున వాటికి కూడా మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు పనిచేస్తారని, అలాంటి వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హింసను నిర్మించి శాంతియుత వాతావరణం నెలకొల్పడంతో పాటు, సమాజంలో మత్తుమందుల నిర్మూలనకు పోలీసులు కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్లు మత్తుపదార్థాల నివారణకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,అడిషనల్ ఎస్‌పి రమేష్,దేవరకొండ ఏ సి పి మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## నారయ్య సిపిఐకి చేసిన సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/డిండి:** సిపిఐ సినియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ వడ్డెమాను నారయ్య సిపిఐ పార్టీకి చేసిన ఏవలు మరువలేనివని నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా కడవరకు పార్టీలో పని చేసిన నారయ్యను కుటుంబం, పార్టీ కొల్పోవడం తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం సిపిఐ మాజీ ఎంపిడిసి వడ్డెమాను నారయ్య సంస్మరణ సభ ఖానాపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈసభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డిలు నారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ నారయ్య కమ్యూనిస్టు పార్టీలో సామాన్య కార్యకర్త నుండి మొదలుకొని ఖానాపూర్ ఉప సర్పంచ్‌గా, తిప్పల్‌నేని గౌరారం ఎంపిటిసిగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులుగా పనిచేశారని, పార్టీలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ పాల్గొని కార్యకర్తలను తరలించేవారని అన్నారు. నారయ్య క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు నాయకుడని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జల్లా అధ్యక్షులు మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు విజేందర్‌రెడ్డి, శైలేష్, శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ట్రిపుల్ ఆర్‌తో భూములు కోల్పోతున్నాం

### మంత్రిని కలవకముందే బాధితులను అదుపులోకి తీసుకొని రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలింపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా వేస్తున్న త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోలుపోతున్న భూ బాధితులు ఫస్ట్ అలైన్మెంట్ ప్రకారంగానే త్రిబుల్ ఆర్ నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని కలవడానికి నల్లగొండలోని ఇందిరా భవన్ క్యాంప్ కార్యాలయంకు వచ్చారు. మంత్రిని కలవకముందే బాధితులను అదుపులోకి తీసుకొని రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ నాంపల్లి, మర్రిగూడలో కొన్ని గ్రామాలలో ట్రిబుల్ ఆర్ రోడ్డు వల్ల తమ భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం మొదటి సారి అలైన్మెంట్‌లో తమ భూములకు సంబందించి రానేదని,రెండోవ అలైన్మెంట్ ప్రకటించడం వలన భూములు కోల్పోతున్నామని పేర్కొన్నారు. ఫస్ట్ అలైన్మెంట్ ప్రకారంగానే త్రిబుల్ ఆర్ నిర్మించాలని బాధితుల డిమాండ్ చేశారు.లేదా ప్రభుత్వ రేటు ప్రకారం కాకుండా మార్కెట్ రేటు ప్రకారంగా రేటు ప్రకటించకపోతే త్రిబుల్ ఆర్ రోడు నిర్మాణం జరగనివ్వమని హెచ్చరించారు.

## జాతీయ లోక్ అదాలత్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ,రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా లోని అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా 71 సివిలు కేసులు, 15921 క్రిమినలు, 96 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 50 బ్యాంక్ కేసులు, 73 సైబర్ క్రైమ్ కేసులు, 35టాన్స్కో, 10446 ట్రాఫిక్ చాలాన్‌కేసులు మొత్తం 26692 (పెండింగ్ , ప్రిలిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ. 5.95కోట్ల నష్టపరిహారం ఇప్పించగ, రూ. 32,83,184 బాంక్ కేసులలో రుణపరిహారం, సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 4,51,245,యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా జడ్జి , చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, ఎం. నాగరాజు,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి,కార్యదరి, పి.పురుషోత్తం రావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కట్ట అనంత రెడ్డి ,న్యాయవాదులు పాల్గొన్నారు.



## జావిద్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేసి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా శనివారం మిర్యాలగూడ ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్తానిక మస్జీద్ సరాయే మీరాలంలో పూలమాలలు, శాలువాలతో జావిద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు ఖాజా హమీదొద్దీన్, ఎండి.అస్లాం, ఎండి.అయూబ్, నాహీద్, జహంగీర్‌అలీ, మన్నాన్, కైసర్, జాని, పర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్, మౌజన్, మహిమూద్‌అలీ, ఆరీఫ్‌అలీ, మోయిద్, జుబేర్, అబ్బాస్, సలాఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజిలి సురేష్ అనారోగ్యంతో పంజగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పోందుతున్న బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.75 వేల ఎల్వోసిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం అందజేశారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మొగుదాల యాదయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఉప్పరగొని అంజయ్య తల్లి ఉప్పరగొని నర్సమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఇరు కుటుంబాలను చల్లమల్ల కృష్ణారెడ్డి పరామర్శించి రూ.25,000 యాదయ్య కుటుంబానికి రూ.20,000 నర్సమ్మ కుటుంబానికి హార్దిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస మల్ల యాదయ్య, చిలువేరు నరసింహ, బైకని నరేందర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, మినుగు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క రైతుకు యూరియా అందిస్తాం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని పోలేపల్లి గేటు వద్ద గల ఆగ్రోస్ దుకాణం వద్ద శనివారం రైతులు ఉదయం నుండే బారులు తీరారు. వ్యవసాయ అధికారులు రైతుల ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకొని రెండు బస్తాల యూరియాను అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతపై దృష్టి సారించి రైతులకు యూరియాను అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో మండలంలో ఎటువంటి యూరియా కొరత లేకుండా ఉండేదని ఇప్పుడు మాత్రం యూరియా కోసం రోజుల కొద్ది క్యూలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని కొంత మంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారి లక్పతి మాట్లాడుతూ యూరియా కావాల్సిన రైతులు ఆధార్ కార్డు జీరాక్స్‌తో అగ్రోస్ సెంటర్ వద్దకు వస్తే యూరియాను అందజేయడం జరుగుతుందని ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియాను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సెంటర్ వద్దకు పెద్ద ఎత్తున రైతులు వచ్చినప్పటికి పోలీసుల సహకారంతో ప్రతి ఒక్క రైతుకు యూరియాను అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## యువత ప్రపంచంలో దేశ అభివృద్ధి నీ చాటుదాం




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యువత కొత్త ఆలోచనలు చేద్దాం ప్రపంచంలో దేశ అభివృద్ధినీ చాటుదాం అని Young India young leadership (ONE STOP SOLUTION FOR YOUTH) ఎన్జీవో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. Young India young leadership (ONE STOP SOLUTION FOR YOUTH) ఎన్జీవో ఆర్గనైజేషన్ 10వ సమావేశం భువనగిరిలోని జాగృతి డిగ్రీ కళాశాలలో జరిగింది. దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ Lead Today change Tomorrow అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, యువత మీలో కొత్త ఆలోచనలు చేయండి ప్రపంచంలో దేశ అభివృద్ధిని చాటండి అని మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చవేదిక young India young leadership నూతన ఆశయం, ఆలోచనతో మా ముందుకు రండి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి భవిత, యువతలో ఉన్న కొత్త ఆలోచనలు దేశ అభివృద్ధికి సోపానాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి కళాశాల ప్రిన్సిపల్ సింగన బోయిన మల్లేశంసార్, వైస్ ప్రెసిడెంట్ మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి సార్, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్ సార్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, మణిపాల్ సార్ పాల్గొన్నారు.

## సూర్యాపేటలో బొడ్డెమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు, బోనాలు, బతుకమ్మ పండుగలు ఎంత ప్రసిద్ధిగాంచిందో బొడ్డెమ్మ కూడా అంతే ప్రసిద్ధి గాంచింది. కాని ఇప్పటి తరానికి బొడ్డెమ్మ అంటే తెలిసిన వారు చాలా కొద్ది మంది మాత్రమే. తెలంగాణ రాష్ట్రం కళలు, సాంప్రదాయాలు, సంస్కృతులకు నిలయం. అసలు బొడ్డెమ్మ అంటే చిన్నపిల్ల అని అర్థం. బాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమిని బొడ్డెమ్మల పున్నమి అంటారు. ఈనెలలో పౌర్ణమి తరువాత వచ్చే పంచమి నుంచి చతుర్ధశి వరకు బొడ్డెమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తారు. బొడ్డెమ్మను పుట్టమట్టితో పెళ్లి కాని అమ్మాయిలతో పుట్ట మట్టిని తీసుకొని వచ్చి ఒక పీఠపై ఒక దానిపై ఒకటి చొప్పున ఐదు అంతస్తులుగా పేరుస్తారు. ప్రకృతి సిద్ధమైన తీరొక్క పూలతో అలంకరించి కలశం చెంబుపై జాకెట్ ముక్క పెట్టి గౌరమ్మను చేసి తొమ్మిది రోజుల పాటు పిల్లలు, మహిళలు, వృద్ధులు ఆటపాటలతో సందడి చేస్తారు. బొడ్డెమ్మను పసుపు, కుంకుమ, అక్షంతలు, పూలు వేస్తూ పూజిస్తుంటారు. బొడ్డెమ్మను గౌరీదేవిగా పిలుస్తారు. బొడ్డెమ్మ ఏర్పాట్లు పెళ్లి కానీ అమ్మాయిలు చేయడం వల్ల త్వరగా పెండ్లిలు అవుతాయని, కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. తొమ్మిది రోజుల తర్వాత బొడ్డెమ్మను నిమజ్జనం చేస్తారు. నిమజ్జనం అయిన మరుసటి రోజు అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయి. శనివారం పట్టణంలోని బాలాజీనగర్‌లో బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలు హాజరై సాంప్రదాయ పద్ధతిలో బొడ్డెమ్మ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలంతా కోలాటాలతో బతుకమ్మ పాటలతో ఆడిపాడి సందడిగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముశం ధనలక్ష్మి, గజ్జల కళ్యాణి, సీత శాంతలక్ష్మి, రాజబోయిన సుజాత, సీత రమణ, శ్యామల అరుణ, కస్తూరి స్వప్న, ఒంటెద్దు నిర్మల, దాసరి సునీత, మగ్గం సుజాత పాల్గొన్నారు.

## బేతెస్థ ఫౌండేషన్ సహాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పాలకీడు మండల కేంద్రం నందు మీగడంపాడు తండలో ఇటీవల కాలంలో భూక్య కరుణాకర్ కుటుంబ సభ్యులకు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయాలు కాగా వైద్య ఖర్చులకు చాలా డబ్బులు ఖర్చు అయ్యింది. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులతోపాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి జాకబ్‌రాజు, పాతకోటి దేవదానం, బానోత్ చందు, సోమల్లీ పాల్గొన్నారు.






## హెటిరో డ్రగ్స్ లబరేటరీ వారి ప్రాంగణ నియామకాలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం చివరి సంవత్సరం ముగిసిన విద్యార్థులకు హెటిరో డ్రగ్స్ లబరేటరీ ప్రాంగణ నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినారు. ఇట్టి ప్రాంగణ నియమ కాలలో 12 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ప్రాంగణ నియమకాలలో ఎన్నికైనటువంటి విద్యార్థిని, విద్యార్థులను అభినందించినారు. కళాశాల ఏవో శ్రీమతి సునీత, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, నాగరాజు, అహ్మద్, ప్రియాంక, అమర్నాథ్, పారిజాత, అమూల్య, మహేష్, రవీందర్, కృష్ణ ,హెటిరో డ్రగ్స్ లబరేటరీ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలు అనిర్వచనీయం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సామాజిక అభ్యున్నతి కోసం లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అనిర్వచనీయమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది రోగులకు, వారి సహాయకులకు లయన్ నీలా మోహన్‌రావు కుటుంబసభ్యులు అల్పాహార వితరణ చేపట్టగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలో యువత పాల్గొనాలని అన్నారు. లయన్స్‌క్లబ్ స్ఫూర్తితో అనేక సేవా సంస్థలు విస్తరిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు బీఎం.నాయుడు, కార్యదర్శి కూటాల రాంబాబు, యనగండ్ల లింగయ్య, ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి , క్యామా వెంకటేష్, సింగు రాంబాబు, పసునూరి స్వప్న మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు అన్నారు. శనివారం డిండిలోని ప్రభుత్వ షెడ్యూల్ కులంల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం నందు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కల్పిస్తున్న వసతులు, మోనూ ప్రకారం భోజనం, దుప్పట్లు, కార్పెట్లు, నోట్ బుక్స్, పారగాన్ చెప్పులు, 4 జతల దుస్తులు అందించడంపై తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులతో చర్చించారు. ఈ సమావేశంలో మెడికల్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు రామారావు, రిటైర్డ్ పిఈటి శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఖాజా, ఏఎన్ఎం రుక్సానా, వసతి గృహసిబ్బంది పాల్గొన్నారు.





## ఆరుట్ల దంపతులు నేటి యువతకు ఆదర్శం

**ప్రజాపక్షం/ఆలేరు** : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పెద్ద ఎత్తున పోరాటాలు సాగించిన ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి దంపతులు నేటి యువతకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలోని ఆరుట్ల దంపతుల స్థూపాలకు పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడి ఎంతోమంది పేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత ఆరుట్ల దంపతులకె దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పోన్నబోయిన రవి, నాయకులు పోతు ప్రవీణ్, ఆంజనేయులు, గ్యార బిక్షపతి, మల్లయ్య, రాములు, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, రాజయ్య, నరసింహులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని విమర్శించడం సరికాదు

**ప్రజాపక్షం/నూతనకల్ :** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జటంగి శ్రీశైలం అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని పది సంవత్సరాలు సూర్యాపేట జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన జగదీష్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు మానుకొని అభివృద్ధి చేయాలని కోరారు.

## జాతీయ జెండా ఎగురవేయాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటుగా ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఎగరవేయాలని, తెలంగాణా విమోచన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ తెలిపారు. తుర్కపల్లి మండల కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి సేవ పక్షం కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొక్కొండ లక్ష్మీ నారాయణ, యాట పెంటయ్య, కందుకూరు చెల్మయ్య, ఆకుల రమేష్, సైదులు, చాంద్ పాషా, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, డొంకేన రాజు గౌడ్, జక్కుల వెంకటేష్‌కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీతాలు అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** కుటుంబ పోషణ భారంతోకాంట్రాక్ట్ ఉద్యోగస్తుడు కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డడని సోమిరెడ్డి ది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్యే అని ఔట్సోర్సింగ్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పొందక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని దీంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లో పడి ఏమి చెయ్యలో అర్థం కాని స్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించి ప్రతినెలా జీతాలు చెల్లించాల ని విజ్ఞప్తి చేశారు.ఆత్మహత్యకు పాల్పడ్డ సోమిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పందుల వెంకన్న, సందీప్, భిక్షం, పట్టేటి నాగయ్య తదితరులున్నారు.

## ఎంఆర్‌పి ధరకే యూరియాను విక్రయించాలి



**ప్రజాపక్షం/చండూరుః** ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు ఎమ్మార్పీ ధరకే యూరియాను విక్రయించాలని చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి అన్నారు. శనివారం చండూరు పోలీస్ స్టేషన్‌లో చండూరు మండల ఫర్టిలైజర్ డీలర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియాను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ,అక్రమంగా యూరియాను నిల్వచేసి కొరత సృష్టించినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏడిఏ వేణుగోపాల్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్లు ఎవరైన యూరియాను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అదే విధంగా అటువంటి షాపుల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. దుకాణాదారులు ప్రతి నిత్యం స్టాక్‌బోర్డ్ రిజిస్టర్ , ఈపాస్ యంత్రాలను అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఎన్. వెంకన్న, మండల ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు అసౌకర్యం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** రోడ్ల వెంట బండ్లపై వ్యాపారాలు చేసే చిరు వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ వ్యాపారాలు చేసుకోవాలని హుజూర్‌నగర్ ఎస్ఐ బండి. మోహన్ బాబు అన్నారు. శనివారం ఐఎన్‌టియుసి అనుబంధ సంఘమైన ఫ్రూట్స్ మర్చంట్,పెట్టి వెండర్స్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్ అధ్యక్షతన ట్రాఫిక్ నియంత్రణ కొరకై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య,బ్లాక్ ఐఎన్టియుసి అధ్యక్షులు చిట్యాల అమర్‌నాద్ రెడ్డి,మండల అధ్యక్షుడు మేళ్ళచెర్వు ముక్కంటి,పాశం రామరాజు, చింతకాయల రాము,జాన్ సైదా,గౌని లింగరాజు, వెంకటేశ్వర్లు,ఉస్మాన్,లలిత,రమణ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది యూనియన్ మండల అధ్యక్షుడిగా స్వామి గౌడ్



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలో శనివారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య సమక్షంలో నిర్వహించిన తుర్కపల్లి మండల గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ కమిటీలో మండల అధ్యక్షులుగా దత్తాయపల్లి గ్రామ పంచాయితీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎరుకల స్వామి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పల్లెపాటి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా దానావత్ మల్లేష్, సహాయ కార్యదర్శిగా నల్ల కరుణాకర్, కోశాధికారిగా తూటి గణేష్, ప్రచార కార్యదర్శిగా నల్ల కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా, ఇటికాల కృష్ణ, తుడం సురేష్, ఉపాధ్యక్షులుగా మాడవత్ బాచ్య, గూగులోత్ శంకర్, కన్వీనర్‌గా ఇటీకాల సుశీల, కో కన్వీనర్లుగా కోట లావణ్య, నల్ల సత్తెమ్మ, లకావత్ బుజ్జి, నాగారం మంగను ఎన్నుకున్నారు.

## నకిలీ ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఫర్టీలైజర్ దుకాణాలలో రైతులకు నకిలీ ఎరువులు, పురుగులమందులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దేవరకొండ సిఐ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో పలు ఫర్టీలైజర్ దుకాణాలను తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు. రైతులకి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని యూరియా అక్రమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుందని కోదాడ తహసిల్దార్ వాజీద్ అలీ తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ ఎస్సీ బాలుర హస్టల్, అనంతగిరి రోడ్డులో గల బాలుర ఎస్సీ బి వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనని అన్నారు. పాఠశాలల్లో వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు గమనించి వసతి గృహంలో జరిగే సమావేశాలకు తరచూ హాజరుకావాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్‌కు దీటుగా ఎంతో ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ హస్టల్స్‌లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. వార్డెన్లు బి.ప్రభాకర్, దేశబోని సైదులు, ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీమాస్త్రంతో పురుగుల నివారణ



**ప్రజాపక్షం/మునగాల:** నీమాస్త్రం ద్రావణంతో వరిలో అశించే పురుగులను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు శనివారం మునగాల మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామంతో తాను స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్యయాత్రలో భాగంగా బేతం రవీందర్‌రెడ్డి ఇంటి వద్ద నీమాస్త్రం ద్రావణం తయారు చేయు విధానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నీమాస్త్ర తయారికి 100 లీటర్ల నీరు, ఐదు కిలోల వేప ఆకు, ఐదు లీటర్ల ఆవుమూత్రం, ఒక కిలో ఆవుపేడ ఒక డ్రమ్‌లో కలపాలి. ఈ ద్రావణాన్ని కర్రతో బాగా కలపాలి. 24 గంటల పాటు మూత వేయాలి, తర్వాత వడబోసి పంటపై నీరు పిచికారి చేయాలన్నారు. ఈ ద్రావణం రసం పీల్చే పురుగులు, ఇతర చిన్న పురుగులు కాండం తొలిచే పురుగు, ఆకుచుట్టు పురుగులను నివారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బేతం మల్లారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

## పోరాట సంస్మరణ దినోత్సవం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రపంచ చారిత్రాత్మక వీర తెలంగాణ విప్లవ, సాయుధ, రైతాంగ, గెరిల్లా పోరాట సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలి అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, ప్రధాన కార్యదర్శి బయ్య మల్లికార్జున్‌లు మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ లేకుండా, దోపిడి దురాగతాలకు పాల్పడి, ప్రజల్ని బానిసలుగా చేసుకొని పరిపాలించిన నిజాంలకు వ్యతిరేకంగా పోరాడి ఎందరో అమరులైనారని గుర్తు చేశారు. నల్లపాటి అప్పారావు, సట్టు వెంకన్న, తన్నీరు యాదగిరి, షేక్ సైదులు, వీర్లపాటి వెంకన్న, గీసా రాంచందర్, చంద్రమౌళి, దేవత్ కిషన్ నాయక్, బోళ్ళ సోమిరెడ్డి పాల్గొన్నారు.

## సేవా పక్షం కార్యక్రమాలు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తేదీ నుంచి మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్ రెండవ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మండల కార్యశీల కార్యక్రమం నిర్వహించారు.



## తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

**ప్రజాపక్షం/ హాలియా:** తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నియోజకవర్గం శనివారం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను ఆధ్వర్యంలో హాలియాలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి కోటేష్, జటావత్ రవి నాయక్, నరేష్, కారంపూడి ధనమ్మ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, పొదిలి వెంకన్న పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణ

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలం నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంత మంది ఆన్లైన్‌లో ఇసుకను బుకింగ్ చేసుకొని పక్క మండలంలోని గ్రామాలలో డ్రంప్ చేసి లారీల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు వవరిస్తున్నారని మండిపడ్డారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు ఇసుక చేరేలా అధికారులు పరిశీలించి ఇసుకకు పర్మిషన్ ఇవ్వాలని కోరారు.

## బిజెపి సేవా పక్వాడ కార్యక్రమం

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం కొదండపూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు జగదీష్ రెడ్డి ఆధార్యం లో సేవ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు రావడం జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి కేకే రెడ్డి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ సేవ పక్షంలో భాగంగా సెప్టెంబర్ 17 వ తారీకు రోజు నుండి రాష్ట్ర పార్టీ కొన్ని కార్యక్రమాలు ఇచ్చింది. కేంద్రంలో నరేంద్ర మోడీజీ పాలనలో దేవం సురక్షితంగా వుంది ప్రజలకు అన్నీ విధాలా పథకాలు అందుతుంనవి గ్రామాల అభివృద్ధి, రైతులకు సబ్సిడీ ఎరువులు, రైతులకు పంటలకు మద్దతు రేట్లు , కిసాన్ సమ్మాన్ నీది యోజన వంటి పథకాలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు పరశురాం నాయుడు వెంకటరామిరెడ్డి, శివరాం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, మండల కార్యదర్శి నరేష్, మహేష్, బిసన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరుపై పోటీదారులలో ఉత్కంఠ....

### రిజర్వేషన్లపై ఊహాగానాలు




**ప్రజాపక్షం/గుండాల:** గ్రామాల్లో సర్పంచులు లేక గ్రామీణ వ్యవస్థ కుంటుపడుతుందని సెప్టెంబర్ 30వ తేది లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలను జారీ చేసి సమయం కూడా దగ్గరపడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు పావులు కదుపుతున్నది. గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నహాకాల్లో భాగంగా జిల్లా అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎన్నికల జాబితాను కూడా ప్రచురిచింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడు నిర్వహిస్తుందనే విషయమై స్పష్టత లేకపోవడంతో పోటీ చేసే నాయకులకు కునుకులేకుండా పోయింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన వెంటనే స్థానిక సంస్థలు నిర్వహించాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో రిజర్వేషన్ల తర్వాత ఎవరికి ఎన్ని స్థానాలనే దానిపై నాయకులు ఊహాగానాలు నడుస్తున్నాయి. స్థానిక సంస్థల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండ గా ఉంటారని కాంగ్రెస్ శ్రేణులు ధీమాలో ఉండగా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని బిఆర్ఎస్ పార్టీ ధీమాగా ఉన్నాయి. ఏదిఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి పోటాపోటీగా ఉండబోతుంది.

## ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి అశోక్, పగిడి జీడయ్యయాదవ్‌లు కేక్ కట్ కట్ చేసి పంపిణి చేసి మాట్లాడారు. బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బడుగు, బలహీనవర్గాల ఆశా జ్యోతి ఆర్. కృష్ణయ్య అని అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుండాలని అనేక పోరాటాలు చేసిన ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని అన్నారు. బీసీలు పొందుతున్న ప్రతి పదవి వెనక ఆర్.కృష్ణయ్య కృషి ఉందన్నారు. బీసీలకు పంచాయతీరాజ్ ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఆర్.కృష్ణయ్య ఎన్నో పోరాటాలు చేశారని, బీసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు చేశారని అన్నారు. బీసీలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్ల గురించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న గొప్ప వ్యక్తి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆర్.కృష్ణయ్య ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జక్క నాగేశ్వర్‌రావు, వెంకటేష్ గౌడ్, గంగాధర్, నరేష్, శంకర్, ప్రసాద్, సతీష్, వినయ్ పాల్గొన్నారు.

## సాగర్‌లో భారీ వర్షం.... రోడ్లు జలమయం...



**ప్రజాపక్షం/నందికొండ:** సాగర్ లో శనివారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురుస్తుంది ఉదయం కాసేపు పొడిగా ఉన్న వాతావరణం మధ్యాహ్న సమయంలో కొద్ది సేపటికే కారు మబ్బులు కమ్ముకుని భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం అంతా మబ్బులు కమ్ముకోవడంతో సాయంత్రం 4గంటలకే వెలుతురు మందగించింది మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉండటంతో స్థానిక ప్రజలు కొంత ఇబ్బందులకు గురయ్యారు. గంటల తరబడి వర్షం కులుస్తుండటంతో రోడ్లన్నీ జలమయ య్యాయి. ఇంకా కారు మబ్బులు కమ్ముకొని ఉండటంతో రాత్రి కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నది.

**ప్రజాపక్షం /హాలియా:** వాతావరణం లో ఏర్పడిన మార్పులు మూలంగా గత రెండు రోజులుగా చిరుజల్లులు, ముసురుతో వర్షం కురుస్తూనే ఉంది. శుక్రవారం, శనివారం రెండు రోజులుగా ఆకాశం మేఘవృతమై చిరుజల్లులు కురుస్తున్నాయి. ముఖ్యంగా శనివారం రోజంతా ఒక మోస్తారు వర్షం కురియడంతో పత్తి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పత్తికి యూరియా పెట్టి వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఒకింత ఆనందాన్నిస్తున్నాయి. దీంతోపాటు ఆయకట్టులో సాగుచేసిన వరి పంటకు కూడా ఈ ముసురు వర్షం ఎంతో కొంత ఉపయోగపడుతుందనే చెప్పాలి.

## వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయండి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని కామ్రేడ్ రెబ్బాస్ రాములు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఆసుపత్రి ఏర్పడి 75 సంవత్సరాలు అవుతుందని ఈ ప్రాంత ప్రజలకు వంద పడకల ఆసుపత్రి కావాలని పలుమారు ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. పది పడకల నుంచి 50 పడకలకు పెంచినా రోగులకు సరిపోవడం లేదని అన్నారు. రోజుకు 600మందికి పైగా రోగులు ఆసుపత్రికి వస్తుండడంతో బెడ్‌లు సరిపోవడంలేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు హైద్రాబాద్‌కు, నల్లగొండకు వెళ్లాల్సిన పరిస్తితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా మండలం నుంచి గ్రామాలకు వెళ్లాలన్నా ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా రోడ్డు సౌకర్యం లేక, బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశంలు స్పందించి ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలని, గ్రామాల్లో రోడ్లకు మరమ్మతులు చేయాలని, బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. లేనట్లయితే ఎంపీ, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని, ఒక రోజు నిరసన దీక్ష చేస్తామని హెచ్చరించారు.

## క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి అండర్ 14,17 విభాగానికి చెందిన కబడ్డీ, కోకో,వాలీబాల్ క్రీడాంశ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచారు శుక్రవారం గర్నెకుంట గ్రామంలోని సెయింట్ థామస్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి అండ్ 14 విభాగంలో ద్వితీయ బహుమతిని సాధించగా. కోకో, వాలీబాల్ రెండు క్రీడాంశాల్లో అండర్ 17, 14 విభాగంలో ప్రథమ బహుమతిని సాధించారు. ఆ తరువాత త్వరలో తిరుమలగిరిలో జరగబోయే నియోజకవర్గ స్థాయి క్రీడల్లో వీరితో పాటు మరికొంతమంది క్రీడాకారులు ఎంపిక కావడం గమనార్హం. ప్రిన్సిపాల్ రవికుమార్ పాఠశాల పిఈటి, పీడీ లతో పాటు క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

## యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్ అన్నారు.అగ్రికల్చర్ ఆఫీసర్ గంట హర్షితను కలిసి వినతి పత్రం శనివారం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్ మాట్లాడుతూ రైతులకి సకాలంలో యూరియా అందివ్వడంలో పాలకవర్గాలు ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు.ఈ దేశానికి రైతే వెన్నుముక్క రైతే రాజు అని సభలలో సమావేశాలలో చెప్పుకునే అధికార పార్టీలు.కానీ రైతులకి యూరియాను అంందిచడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.ఇప్పటికైనా రైతులకి పూర్తి స్థాయిలో యూరియాని అందించి పంట నష్టం జరగకుండా చూడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ కమిటీ సభ్యులు షేక్ చాంద్ బాషా,జగదీష్ ,ఎస్ఎఫ్ఐ శివ తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** స్థానిక ప్రభుత్వ బాలుర వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం వార్డెన్ జగదీష్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థుల విద్య వసతి సౌకర్యాలు ఆహార నాణ్యత క్రమశిక్షణ ఆరోగ్య పరిరక్షణ అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వసతి గృహ సిబ్బంది కలిసి కృషి చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడమే కాకుండా ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు కూడా వారి పిల్లల హాజరు చదువు పట్ల ఆసక్తి చూపించాలని అన్నారు. తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ వసతిగృహంలో ఉన్న సదుపాయాలు మెరుగుపరచాలని ఆహార నాణ్యతను మరింత పర్యవేక్షించాలని కోరారు.

# ఫలించిన రైతు భగీరథ యత్నం

**-అభినందనలు తెలిపిన అధికారులు, రైతులు**

**ప్రజాపక్షం/అశ్వాపురం:** తుమ్మల చెరువు శెట్టర్ తెరుచుకోవడంతో రైతుల, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా తుమ్మల చెరువు శెట్టర్ జామ్ అయి నీళ్లు రాక రైతులు ఇబ్బంది పడుతుంటే సంబంధిత అధికారులు వచ్చినా ఫలితం లేకపోవడంతో శనివారం రైతులు బద్దం శంబిరెడ్డి, తూము చిన్న రాఘవులు, తుక్కని రామిరెడ్డి, కందిమల్ల రాంరెడ్డి, అక్కినేని శ్రీను తదితర రైతులందరు కలిసి శెట్టర్ తెరవడానికి మూడు టన్నుల బరువు లాగే చైన్ పుల్లి సహాయంతో విశ్వ ప్రయత్నం చేశారు. బరువు ఆపలేక సపోర్టింగ్‌లు వంగిపోవడంతో రైతులను నిరాశ చూసి అందరు బాధపడుతుంటే చలించిపోయిన రామచంద్రపురం గ్రామ నివాసి బద్దం శంబిరెడ్డి రైతులంతా కలిసి మరో ప్రయత్నం చేద్దామని అనుభవజ్ఞుడైనా మెకానిక్ తన గ్రామంలో ఉన్నాడని కొమ్ము మల్లయ్యను తీసుకువచ్చాడు. ఈ సారి 10 టన్నుల బరువు



మోయాగలిగే చైన్ పుల్లీల సహాయంతో మెకానిక్ మల్లయ్య 20 అడుగుల నీటి లోపల ఉన్న శెట్టర్‌కు లింక్ తగిలించి శెట్టర్‌ను ఆరడుగు మందం లేపారు. ఒక్కసారిగా కదిలిన శెట్టర్‌ను తెరిచిన మల్లయ్యను, ఆయనను తీసుకువచ్చిన శంబిరెడ్డిని అందరూ అభినందించారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను
# వక్రీకరించాలని చూస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/ములకలపల్లి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చిత్రను వక్రీకరించాలని చూస్తున్నారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఎటువంటి సంబంధం లేని వాళ్ళు కూడా చరిత్ర కారులుగా చెలామణి అవ్వాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఆనాటి నిజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటన్ని నడిపింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. దేశ వ్యాపితంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని మతోన్మాద రాజకీయాలను ఎండాకట్టాలని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, లౌకికవాద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు నడుం బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మాలోతు రావూజా, గౌరి నాగేశ్వరరావు, నిమ్మల మధు, పాయం అమల, సోయం కృష్ణ, మంచాల సారయ్య, వర్సా శ్రీరాములు, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య, బుగ్గ వెంకట నర్సమ్మ, గుగులోతు దేవేందర్, పద్దం తిరుపతమ్మ, ఓరుగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఎస్టీ జాబిత నుండి లంబాడీలను తొలగించే వరకు ఆదివాసీల ఉద్యమం ఆగదని ఏఈడబ్ల్యూసిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొడియం బాలరాజు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామం నుండి రాయపాడు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలో ఆదివాసి జేఏసి మండల అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఆదివాసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1976లో ఉమ్మడి ఆంధ్రప్రదేవ్ ఉన్నప్పుడు ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీలకు, తెలంగాణ ఏర్పాటు తర్వాత వారికి ఎస్టీ రిజర్వేషన్ వర్తించదని, వారు కేవలం జీవో ద్వారానే 48ఏళ్ల నుండి ఎస్టీలుగా కొనసాగుతున్నారని ఇటీవల సుప్రీం కోర్టులో భద్రాచలం ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావు, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు పిటిషన్ వేశారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లంబాడ కులం ఎస్టీనా, కాదా అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరాలు కావాలని సుప్రీం కోర్టు కోరిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్‌ల నుండి వలస వచ్చిన లంబాడల వల్ల ఆదివాసీల అస్తిత్వం లేకుండా చేసిందన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి మండల జేఏసీ అధ్యక్షులు ఉపాయం రమేష్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడం



వెంకటేశ్వర్లు, మాజీ జెడ్‌పిటిసి కొమరం హనుమంతరావు, పాపారావు, మాజీ ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఏఈడబ్ల్యూసిపి లీగల్ అడ్వైజర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మడకం శ్రీను, ఏఈడబ్ల్యూసిపి రాష్ట్ర అడ్వైజర్ పోడియం బాలరాజు, పాయం సత్యనారాయణ, గుగ్గల వినోద్, అగ్ని, గుగ్గల లక్ష్మయ్య, పూణెం శ్రీను, గుగ్గల లక్ష్మయ్య, బొమ్మల కనకరాజు, వెంకట కృష్ణ, జరా భాస్కర్, కొమరం చంద్రం, సుధాకర్, కేశవరావు, సతీష్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతి విజయం

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతి విజయం కార్యక్రమం ఇరవెండి గ్రామంలో పంచాక్షరయ్య ఇంట్లో శనివారి నిర్వహించారు. గణేష్ ప్రార్థనలతో మొదలైన కార్యక్రమంలో కవులు తమ కవితలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు భగవద్గీత పద్యాలతో ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పిల్లలను పలువురు అభినందించారు. భారతి విజయం అనే కార్యక్రమం ముందు ముందు కూడా ఇలాగే జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి శిగురుమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన వహించగా వల్లూరిపల్లి వంశీ, తాళ్లూ పంచాక్షరయ్య, సన్మాన గ్రహీత మాల్య శ్రీలు వేదికపై కూర్చుకున్నారు. కవితలు పద్యాలు పాటలు మొదలగు వాటిని కవులు గాయకులు ఆలపించి శ్రోతలను రంజింప చేశారు. ఈకార్యక్రమానికి వచ్చిన కవులను శాలువాలతో సత్కరించారు.



# తెలుగు కీర్తి కిరీటాలు మౌలాలి

**ప్రజాపక్షం/కల్లూరుః** తెలుగు కీర్తి కిరీటాలు మౌలాలి అంతర్జాతీయ బిరుదుతో శనివారం హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని సరదా మ్యూజిక్ స్టూడియోలో ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్, అభినందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన



జాతీయస్థాయి కార్యక్రమంలో కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా గణితం ఉపాధ్యాయులుగా మౌలాలి ని జాతీయ ఉత్తమ పురస్కారంతో ప్రతిష్ఠాత్మకమైన తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ బిరుదుతో ఘనంగా సత్కరించారు. మంచి ఉపాధ్యాయుడుగా పేరు పొందడం లెక్కలలో నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించడం వ్యక్తిత్వ వికాసం శ్రమ పట్ల నిబద్ధత కలిగి ఉండటం సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం దాతల సహకారంతో పాఠశాలలో వసతులు కల్పనకు కృషి చేయడం తదితర అంశాలపై ఈ పురస్కారానికి ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కీర్తి లతా, రామారావు చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మట్టా రాగమయి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు 90 మందికి 28,82500, లక్షల రూపాయలను, కళ్యాణ లక్ష్మి షాదీ ము



బారక్ చెక్కులు 22 మందికి 22,02,552 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల పేద ప్రజలు ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర ఆలయం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. స్వామి వారు అమ్మవార్లు ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, అర్చకులు రాజీవ్‌శర్మల ఆధ్వర్యంలో



ఘనంగా పంచామృతాలతో సర్వాంగభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మ వార్ల నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్, వేదపండితులు విజయకృష్ణ, సాయి, అభిలాష్, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు నిత్యవసరాల వితరణ

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పేద కుటుంబాలకు సుధా హెర్బల్ చారిటబుల్ ఫౌండర్ అనువంశిక ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ళ సుధారాణి అండగా నిలిచారు. వారికి నెలకు సరిపడా నిత్యవసరాలను శనివారం వితరణగా అందించారు. పట్టణంలోని ఎన్టీ ఆర్ కాలనీకి చెందిన సుజాత కు మానసికస్థితి సరిగా లేకపోవటంతో పనికి వెళ్ళలేని స్థితిలో ఇబ్బంది పడుతుంది. అదే విధంగా రాజీవ్ కాలనీ కి చెందిన గోపి తలకు బలమైన దెబ్బ తగలడంతో తరచూ ఫిట్స్ వస్తున్నాయని, గోపి దంపతులకు



ఐదుగురు పిల్లలు, గోపి ఇటీవల పనిచేస్తుండగా ఫిట్స్ రావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటినుంచి అతడు పనికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. సుజాత, గోపిల పరిస్థితిని తెలుసుకున్న సుధారాణి వారి నివాసాలకు వెళ్ళి వారి పరిస్థితి చూసి వెంటనే నెలకు సరిపడా బియ్యం నిత్యవసరాలు అందజేశారు.

# ఎస్‌సి సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా గద్దల నియామకం

**ప్రజాపక్షం/పాల్వంచ :** తెలంగాణ ఎస్.సి సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పాల్వంచ మండలం దంతెలబోర ఎస్‌సి కాలనీకి చెందిన మాజీ సర్పంచ్ గద్దల రమేష్‌ను నియమిస్తూ టిపిసిసి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం శనివారం నియామక పత్రాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా గత పది సంవత్సరాల నుండి పార్టీ బలోపేతానికి చేసిన కృషికి దక్కిన ఫలితమేనన్నారు.



తనపై నమ్మకంతో రాష్ట్ర కన్వీనర్‌గా ఎంపిక చేసిన ప్రీతంకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు.

# నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత



## -ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలను వ్యవసాయ శాఖ విశ్రాంత ఏడి పి. కోటేశ్వరరావు, కూసుమంచి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు ప్రశంసించారు. శనివారం కృషిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేరళ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న వైరాకు చెందిన నిరుపేద విద్యార్థి బసవోజు మనోజ్‌కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ రూ. 20వేల చెక్కును కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు అందజేశారు. ఖమ్మం వైఎస్ఆర్ కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థి తాటికొండ సోమశేఖర్‌కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు చేయుతగా సమకూర్చిన రూ. 20వేల చెక్కును వ్యవసాయ శాఖ విశ్రాంత ఏడి పుట్టగుంట కోటేశ్వరరావు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ విద్యలో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, సభ్యు లు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మి రాజ్యం లు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జిపిఏటి కోశాధికారి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వరరావు, సీనియర్ పెన్షనర్లు సత్యనారాయణరావు, సుబ్బారావు, నారాయణరావు, పుల్లయ్య, నాగేశ్వరరావు, మురళికృష్ణ, మధు బాబు, ఉమాసుందరి పాల్గొన్నారు.

# హార్వెస్ట్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారోత్సవం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో జరిగిన నమూనా ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రముఖ సివిల్ సర్జన్ డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో విద్యార్థి నాయకులకు జరుగుతున్న ప్రమాణస్వీకార మహోత్సవం మరింత ఉత్సాహాన్ని నింపేదిగా ఉందన్నారు. ఆసక్తి రేకెత్తించేవిధంగా ఎన్నుకున్న ఈనాటి ఈ విద్యార్థి నాయకులే రేపటి నాయకులు కాబట్టి నాయకుడు అంటే ఎలా ఉండాలి, నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలని అనే విషయాన్ని గెలుపొందిన విద్యార్థులకు తెలియజేశారు. మన హక్కుల పట్ల బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సామాజిక అంశాల పట్ల జాగరూకతతో ఉండాలన్నారు. ఇతరులతో కలుపుగోలుతనం గల వ్యక్తులు నాయకులుగా ఉన్న సమాజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను సీనియర్ బాలికల ప్రతినిధి కె. దేవిదీత్య , సీనియర్ బాలుర ప్రతినిధిగా శశాంక్



యాదవ్, జూనియర్ బాలికల ప్రతినిధిగా పి. శ్రీయ ముకుంద, జూనియర్ బాలుర ప్రతినిధిగా సిహెచ్ భార్గవ్ లతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులచే కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, సోషల్ డిపార్ట్‌మెంట్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ కమ్యూనిస్టులదే.. : పోతినేని

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తూ ముస్లిం హిందూ పోరాటంగా చిత్రీకరిస్తుందని, రాబోయే భవిష్యత్ కమ్యూనిస్టులదే అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల భాగంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి, సామినేని రామారావు 17వ వర్ధంతి సందర్భంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సభను ఏర్పాటు చేశారు. తొలుత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు. అనంతం సిపిఎం పార్టీ పతాకాన్ని మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి, సామినేని రామారావు, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పోతినేని సుదర్శన్‌రావు, దివ్వెల వీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని మాట్లాడుతూ భారతీయ రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్న పరిస్థితుల్లో అభ్యుదయ లౌకిక ప్రజాస్వామ్య శక్తుల పాత్రను ముందుకు నడిపించేందుకు ఏచూరి లేని లోటు కొట్ట వచ్చినట్లుగా కన్పిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడటమే సీతారాంకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని తెలిపారు. రాచరిక వ్యవస్థ, భూస్వామయ్య దోపిడిపై ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటమని, ఈ పోరాటంలో హిందువులే కాకుండా



ముస్లింలు పాల్గొన్నారని తెలిపారు. ఈ చారిత్రక పోరాటాన్ని వక్రీకరిస్తూ బిజెపి చేస్తున్న విషప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్న తెలిపారు. ఏచూరి భావజాలాన్ని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లబోతు హన్మంతరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, షేక్.లాలా, మేడగాని తిరుపతిరావు, సగుర్తి సంజీవరావు, కన్నెబోయిన శ్రీను, మందడపు ప్రభాకర్, కూడేలి నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకటనారాయణ, దివ్వెల వీరాంజనేయులు, అనుమోలు అనీల్, సామినేని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 317 కేసులు పరిష్కారం

**ప్రజాపక్షం/మణుగూరు:** జాతీయ లోక్‌ఆదాలత్ భాగంగా మణుగూరు కోర్టు లో ఎస్‌టిసిఎన్‌ఐ యాక్స్ కేసులు 1 సిసి కేసు, 26 ఎస్‌టిసి కేసులు 213 సిసి ఎక్సైజ్, 10 బ్యాంక్ పిఎల్‌సి, 41 బిఎస్ఎన్ఎల్ పిఎల్‌సి 26 మొత్తం 317 కేసులు పరిష్కరించినట్లు మేజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెజిస్ట్రేట్ మాట్లాడుతూ రాజీ మార్గం రాజ మార్గం, రాజీ పడదగిన కేసుల్లో రాజీ చేసుకొని వారి యొక్క సమయాన్ని కుటుంబ అభివృద్ధికై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కు కేసుల్లో కూడా వాది, ప్రతివాదులు ఇరువురు కలిసి రాజీ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య, డీఎస్పీ రవీందర్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, లోక్ అదాలత్ మెంబర్ కె వీర




మధుసూదన్, లీగల్ ఎయిడ్ మెంబర్ పోశం భాస్కర్, న్యాయవాదులు, మణుగూరు సి ఐ నాగబాబు, ఏడూళ్ళ బయ్యారం సి ఐ వెంకటేశ్వర్లు, బ్యాంకర్లు, పోలీస్ సిబ్బంది, కక్షిదార్లు పాల్గొన్నారు.

# పంజాల వెంకటేష్‌ను పరామర్శించిన హరిదీప్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని రాయిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ కుమారుడు పంజాల వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ



మండల పార్టీ అధ్యక్షులు కురెళ్ళ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ఆత్మకూరు ఎంపిటిసి యాస కవిత, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, సింగిల్ విండో డైరెక్టర్ పుట్ట నర్సిరెడ్డి, గాజుల సిద్ధిరాములు, పరకాల రాములు, బెజ్జరబోయిన సత్యనారాయణ, జెట్ట మహేష్, లోడి ప్రదీప్ పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులుఆర్ కృష్ణన్న పుట్టినరోజు సందర్భంగా నల్లగొండ పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్ట వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్య



క్షులు మిర్యాల యాదగిరి,టిడిపి రాష్ట్ర నాయకులు ఎల్‌వి యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణలు కలసి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం గత 50 సంవత్సరాలుగా అభివృద్ధి ఆత్మ గౌరవం రాజ్యాధికార దిశగా ఉద్యమిస్తున్నటువంటి ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణ అన్నారు. 2వేలకు పైగా జీవోలు తీయించి ఘనత ఆర్ కృష్ణ అన్నదే అదేవిధంగా బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు వచ్చేంతవరకు తన జీవితాన్ని బీసీల కోసమే పరితపిస్తూ ఉద్యమిస్తున్నటువంటి నాయకునికి ఆ దేవుడు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేటట్టు ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూరెళ్ళ విజయకుమార్,బక్కతట్ల వెంకన్న యాదవ్,జేరుపోతుల రమేష్ గౌడ్,బత్తుల శ్రీనివాస్,చిట్టి మల్ల దశరథలు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో సర్కారు బడులు

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో కొట్టుమిట్టుతూ కొనసాగుతున్నాయి. పేద విద్యార్థులకు విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పాఠ్యపుస్తకాలు దుస్తులు తదితర పథకాలు తీసుకొచ్చిన పేద విద్యార్థులకు వసతులు సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల మధ్యన విద్యాబోధనలతో కాలం చెల్లిస్తున్నారు. ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు లోని ప్రాథమిక పాఠశాలలో ఇకటి నుంచి ఐదు తరగతులు నడుస్తున్నాయి. 150 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యా బోధనలు చేస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాడు బిసన తెలిపారు. పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజన వేళలో ప్లేట్లు చేతులు శుభ్రం చేసుకోవడానికి నీళ్లు దొరకని దుస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి కనబడుతుంది. ఇండ్ల దగ్గర నుంచి బాటిల్ తోటి నీళ్లు తెచ్చుకొని దాహం తీసుకునే పరిస్థితి ఏర్పడింది. పాఠశాలకు మిషన్ భగీరథ నీళ్లు పైపులైన్ పగిలిపోవడంతో నీళ్లు రాని దుస్థితి ఏర్పండింది. సంపు ట్యాబులు బిగించకుండా రాత్రి వేళలో స్థానికులే ద్వసం చేయడం వలన పాఠశాలలో నీళ్లు రాని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ విద్యార్థులకు టాయిలెట్లు , మరుగుదొడ్లు కూడా లేనందున ఆరు బేటా మూత్ర విసర్జన చేయల్సివచ్చింది. ఇక్కడ స్థానక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, స్వాగ్రాం అయినా సమస్యల తీరని దుస్థితి ఏర్పడింది. పాఠశాల ఆవరణం అపరిశుభ్రతంగా దర్శనం ఇస్తుంది. వర్షాలు వస్తే వర్షం నీరు బయటికి వెళ్లేందుకు అవకాశం లేకుండా ఉన్నది. మన ఊరు మన బడి కింద నిదులు మంజూరు అయిన పూర్తిస్థాయిలో పనులు జరగకపోవడంతో సమస్యల్లో ఈ విద్యార్థులు నెట్టుకొస్తున్నారు. విద్యార్థులకు గదల కొరత కూడా వేధిస్తున్నది. అధికారులకి తెలిపిన ప్రయోజనం లేదని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



